జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 09-5-2025
పేజీలు : 6

# 'ఎర్లీబర్డ్' అంతంతే



- 2024-25 ఆస్తి పన్ను వసూళ్లతో ఖజానా కళకళ
- సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో రూ.9.60 కోట్లు ఇంటి పన్ను వసూలు - ఎర్లీబర్డ్ రాయితీపై అనాసక్తి.. - ఈనెల 7తో ముగిసిన గడువు

సిరిసిల్ల : ఆస్తి పన్ను వసూళ్లలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామపంచాయతీల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీలు సైతం ముందు వరుసలోనే నిలిచాయి. గ్రామపంచాయతీలతో పోల్చుకుంటే మున్సిపాలిటీల్లో 2024-2025 ఆస్తి పన్నుల వసూళ్లలో రూ.9.60 కోట్ల వరకు వసూలు చేశారు. సిరిసిల్ల మున్సిపాలిటీల్లో 96.99శాతం, వేములవాడలో 85.14శాతం పన్నులు వసూలు చేశారు. మున్సిపాలిటీల్లో ప్రతి సంవత్సరం ఎర్లీ బర్డ్ పేరిట ఐదు శాతం రిబేట్‌తో రాయితీ స్కీంలో ఆస్తి పన్ను చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం ఇస్తూ వస్తోంది. ఇందులో భాగంగా మార్చి 31 వరకు సాధారణ పన్నుల వసూలు ప్రక్రియ పూర్తికాగా, ఏప్రిల్ 30వరకు ఐదు శాతం రాయితీతో పన్నులు చెల్లించే అవకాశాన్ని ఇచ్చింది. ఏప్రిల్ 30వరకు కూడా ఆశించిన మేరకు పన్నుల వసూలు లేకపోవడంతో మే 7 వరకు అవకాశాన్ని పొడిగించినా రాయితీపై అంతంత మాత్రంగానే స్పందన వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు 2025-26 ఆస్తి పన్నులకు సంబంధించి సిరిసిల్ల మున్సిపాలిటీలో 23,778 భవనాలకు సంబంధించి రూ 9.75 కోట్లు లక్ష్యంగా ఉంది. ఇందులో 5 శాతం రాయితీని 5,117 ఇండ్లకు సంబంధించి వినియోగించుకున్నారు. 2.37 కోట్లు వసూలు కాగా 24.31 శాతంగా ఉంది. వేములవాడలో 15,002 భవనాలకు సంబంధించి 20.11 కోట్లు కాగా, 3,567 భవనాలకు సంబం?ధించి రూ.1.40 కోట్లు వసూలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ప్రభుత్వ ఆస్తి పన్నులు మినహా ఇళ్లకు సంబంధించిన పన్నులో సిరిసిల్ల మున్సిపాలిటీలో 23,487 ఇళ్లకు రూ.6.36 కోట్ల లక్ష్యానికి రూ.6.13కోట్లతో 96.99 శాతంతో ముందంజలో నిలిచారు. వేములవాడ మున్సిపాలిటీలో రూ.4.07కోట్లు లక్ష్యం కాగా రూ.3.47 కోట్లు వసూలు చేసి 85.14 శాతంతో నిలిచారు.

## పేదలందరికీ మెరుగైన
# వైద్య సదుపాయాలు

పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన..

ప్రైవేటు హాస్పిటల్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి...

ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది..

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

4 లో..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 8: :పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం రోజున ఆరోగ్య శాఖ అధికారులతో స్థానిక నాయకులతో కలిసిపెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు భూమి పూజ, శంకుస్థాపన చేశారు.

### అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న
## వ్యక్తులే లక్ష్యంగా “‘ఆపరేషన్ చబుత్రా’”
### గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు



5 లో..

## గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్ మే 8 (ప్రజా జ్యోతి):** బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్ల మెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లా డిన గొప్ప నాయకుడని అని కొనియాడారు.నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ అని అన్నారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ



శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థు లకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ కోసమే సమ్మె సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు

**గోదావరిఖని , మే 8 (ప్రజా జ్యోతి):** సింగరేణిలో కొత్త గనులు,సంస్థ పరిరక్షణ,4లేబర్ కోడ్ ల రద్దు చేయాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న ఒక రోజు టోకెన్ సమ్మె తలపెట్టినట్లు సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు.గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి,సిఐటియు,టిబిజికెఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్,దేవులపల్లి రాజేందర్,తుమ్మల రాజిరెడ్డి,మాదాసు రామమూర్తి మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి,4లేబర్ కోడ్ లుగా మార్చి పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా,ప్రభుత్వ,ప్రైవేటు పరిశ్రమలలో పని చేస్తున్న సంఘటిత,అసంఘటిత కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధానాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన టోకెన్ సమ్మె కు పిలుపు నిచ్చాయన్నారు.దీనిలో భాగంగా సింగరేణిలో కూడా ఈ టోకెన్ సమ్మెను తలపెట్టినట్లు తెలిపారు.సింగరేణి మనుగడ సాధించాలంటే కొత్త గనులు రావాలని,దేశవ్యాప్తంగా కోట్లాదిమంది మంది కార్మికులు ఈ సమ్మెలో



పాల్గొనున్నట్లు,సమ్మె విజయవంతం చేసి బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వారు ధీమా వ్యక్తం చేశారు.సమ్మె లో సింగరేణికి చెందిన డిమాండ్ లను పరిష్కరించాలని సంస్థ సి అండ్ ఎండి కి సమ్మె నోటీసు అందజేశామన్నారు.4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కొత్త గనులు కేటాయించాలని,సింగరేణి కార్మికులకు సొంత ఇంటిపథకం అమలు చేయాలని,అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను యాజమాన్యమే చెల్లించాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని తదితర డిమాండ్ లను సమ్మె నోటీసులు చేర్చామన్నారు.20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మిక వర్గం పాల్గొని ఒక రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు.విలేఖరుల ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్ ప్రకాష్,మడ్డి ఎల్లా గౌడ్,కవ్వంపల్లి స్వామి,జిగురు రవిందర్,ఎంఏ గౌస్,బి.అన్నారావు,సయ్యద్ సోహేల్,సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్,నరహరి,సారయ్య,టిబిజికెఎస్ నాయకులు వడ్డెపల్లి శంకర్,పి.శ్రీనివాస్ నాయకులు ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సుజాత పై సీపీకి బీజేపీ శ్రేణుల ఫిర్యాదు

**-ఆపరేషన్ సింధూర్ ను ఎగతాళి చేస్తూ పోస్టు-ప్రొఫెసర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్ క్రైం,మే 08 ,ప్రజాజ్యోతి:** దేశాన్ని,సైనికుల సాహసాన్ని కించపరుస్తూ ఏగతాళి చేసేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు,ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని ఇది ముమ్మాటికి దేశద్రోహమేనన్నారు.ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే కొందరు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అంతే కాకుండా తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి,రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ,లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందని పేర్కొన్నారు. టెర్రరిస్టులు మారణాయుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై,దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారని ఇలాంటి దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు.పోలీస్ కమిషనర్ ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు,మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, నాయకులు లడ్డు ముందడ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు



**సుల్తానాబాద్ మే 8 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో గురువారం రోజున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్యాంకు మేనేజర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాల విధివిధానాల ప్రాముఖ్యత గురించి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సుల్తానాబాద్ రైస్ మిల్ యజమాన్యంతో పాటు మహిళా సంఘం గ్రూప్ సభ్యులు అలాగే సుల్తానాబాద్ యూనియన్ బ్యాంక్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి నానేస్తం ఆర్థిక సహాయం



**సుల్తానాబాద్ మే 8 (ప్రజా జ్యోతి):** ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామానికి చెందిన తాండ్ర భూమయ్య గౌంతు క్యాన్సర్ తో బాధపడుతుండగా గురువారం నా నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు. గత ఏడాదిన్నర కాలంగా భూమయ్య గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స కోసం ఆసుపత్రిలో రూ.3 లక్షల వరకు ఖర్చు చేసి అప్పుల పాలైనట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. భూమయ్యకు భార్య కౌసల్య తో పాటు పెళ్లీడుకు వచ్చిన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ప్రతినెల చికిత్స కోసం రూ.25 వేల వరకు ఖర్చవుతుందని, నిరుపేద దళిత కుటుంబమైన తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలను వేడుకుంటున్నాడు. దీంతో ఎలిగేడులోని నా నేస్తం స్వచ్ఛంద సంస్థ స్పందించి ఆర్థిక చేతను అందించారు. ఈ సందర్భంగా నా నేస్తం సంస్థ అధ్యక్షులు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ, పూర్వ అధ్యక్షులు పెంట శ్రీనివాస్, బూర్ల వెంకటేశ్వర్లు, ఆసంపల్లి శంకర్, భూసారపు శ్రీనివాస్, కొత్తిరెడ్డి మల్లారెడ్డి,కట్ల సత్యం నకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి ని వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి

**బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**

**ఎన్నం ప్రకాష్ డిమాండ్**



**కరీంనగర్ బ్యూరో, మే 08, (ప్రజాజ్యోతి):**ఆపరేషన్ సింధూర్ పై దేశాన్ని కించపరిచే విధంగా, సైనికుల సాహసాని ఎగతాళి చేసే విధంగా పోస్ట్ చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సురేపల్లి సుజాత ను వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.సుజాత విద్య వ్యవస్థలో ఉంటూ ద్వేషాన్ని నూరిపోస్తూ, విద్యార్థుల జీవితాలను చిన్న భిన్నం చేస్తున్న విద్యా కమిషన్ సలహాదారు పదవి నుండి తొలగించి ఆమెను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రాబోయే వానాకాలం పంటలో**

**1500 ఎకరాలలో ఆయిల్ పామ్ విస్తరించాలి**

**హార్టికల్చర్ శాఖ పని తీరు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -08:** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హార్టికల్చర్ శాఖ పని తీరు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ, నాన్నమ్మ కష్టంతో ఇంత వాడినయ్యా

**యూపీఎస్సీ (ఐ ఈ ఎస్) 40 ర్యాంకర్ భాను ప్రసాద్**

**చొప్పదండిమే8(ప్రజాజ్యోతి):** అమ్మ,నాన్నమ్మ కష్టంతో ఇంత వాడినయ్యానని యుపిఎస్సి (ఐ ఈ ఎస్) 40వ ర్యాంకర్ ముద్దసాని భాను ప్రసాద్ అన్నారు. గురు వారం ఆయన "ప్రజా జ్యోతి"తో మాట్లాడుతూ యూపీఎస్సీ ఫలితాలు నవంబర్ లోనే విడుదలైనప్పటికీ కొన్ని కారణాల వల్ల తన ర్యాంకును ప్రకటించలేదని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ద్వారా తన ర్యాంకు ఖరారు అయిందని తెలిపారు. తనకు ఆరు సంవత్సరాల వయసు ఉన్నప్పుడే తండ్రి శ్రీనివాస్ మరణించారని, అప్పటినుండి



అమ్మ లక్ష్మి, నానమ్మ సరోజన కృషితో ఇంతవరకు వచ్చానని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తన పెదనాన్న శ్రీనివాస్ ప్రోత్సాహం కూడా ఉందని చెప్పారు. హైదరాబాద్ సిబిఐటిలో 2020లో బీటెక్ పూర్తి అయిందని, ఒక సంవత్సరం పాటు ఎల్ ఎన్ టి ఇన్ఫోటెక్ లో గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ట్రైనీగా ఉద్యోగం చేశానని చెప్పారు. తర్వాత యూపీఎస్సీకి సిద్ధం కాగా రెండుసార్లు విఫలమై మూడో ప్రయత్నంలో విజయం సాధించానని తెలిపారు. ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ లో భాగంగా టెలి కమ్యూనికేషన్ల శాఖలో ఇంజనీర్ గా ఉద్యోగం వస్తుందని వివరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతిసారపు సంపత్, భాను ప్రసాద్ ను శాలువాతో సత్కరించారు. ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వాసుపత్రిలో ఇందుర్తి గర్భిణి మహిళ ప్రసవం

**- పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన శిరీష. -వైద్య బృందాన్ని అభినందిస్తున్న మండల ప్రజలు.**

**చిగురుమామిడి మే 08 (ప్రజా జ్యోతి):** :మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన అందే శిరీష చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు.ఉదయం 6గంటలకు పురిటి నొప్పులతో 108అంబులెన్స్ లో ఆసుపత్రికి వచ్చిన శిరీషకు డాక్టర్ ప్రిసిల్ల,వైద్య సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి సాధారణ కాన్పు చేశారు.ఈ కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనివ్వగా బాబు మూడున్నర కిలోలు ఉన్నాడని,తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని డాక్టర్ తెలిపారు.విజయవంతంగా డెలివరీ చేసిన వైద్యులను మండల ప్రజలు అభినందిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంగా ఉండాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మండల ప్రజలుఅభినందిస్తున్నారు.ఈ



కార్యక్రమంలో డాక్టర్ సంతోష్,సూపర్వైజర్ చంద్రకళ, స్టాఫ్ నర్స్ దీపిక,ఏఎన్ఎం కవిత, ఆశ వర్కర్ లక్ష్మి,స్టాఫ్ నర్స్ సునీత లు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఓ ఘనవిజయం ప్రధానమంత్రి మోడీ కి పాలాభిషేకం

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి 8:** ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాకిస్తాన్ ఉగ్రవాదులను హతమార్చడం హర్షించదగ్గ సంఘటనని బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి అంబేద్కర్ విగ్రహం సమీపంలో పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఉప్పుల కుమార్ నాయకులు గరుడే కిషన్ ఏనగందుల సంతోష్ చొప్పరి సదానందం కారు పాక లా శంకర్ దుస్తా సాయి కొత్తగట్టు నాగరాజు బంగారి సతీష్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**చొప్పదండి, మే 8(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గం కాపు సంఘం ఇన్చార్జులు మడ్లపల్లి శ్రీనివాస్ ,పుల్కం గంగయ్య, కోలా ప్రభాకర్, తోట కృష్ణ, గాండ్ల లక్ష్మణుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షునిగా మల్యాల మహేందర్ ,ఉపాధ్యక్షునిగా మునిగాల తిరుపతి, కొత్త హనుమాన్లు ,ప్రధాన కార్యదర్శిగా అమిరిశెట్టి వెంకటేష్ ,సంయుక్త కార్యదర్శిగా పబ్బ శ్రీనివాస్ ,పేరుక శ్రీనివాస్ కోశాధికారిగా చుప్ప శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులుగా ఉప్పు కరుణాకర్ ,కటకం లక్ష్మయ్య ,గాండ్ల విజయ్, జిల్లాల విజయ్, బచ్చు నర్సయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జక్కన్న అంజయ్య, తోట కోటేష్ , కొట్టే అశోక్, మునిగాల రాజేందర్, మల్లారెడ్డి ,పలు గ్రామాల మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులి సంపత్ గౌడ్



**చిగురుమామిడి మే 08 (ప్రజా జ్యోతి):** పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి సంపత్ గౌడ్ గురువారం మంత్రిని హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విలేకరులతో పులి సంపత్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం తపిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని సంపత్ గౌడ్ ఆకాంక్షించారు.బిసిబిడ్డ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ కి ఎమ్మెల్యే కావటం,రాష్ట్రానికి మంత్రి కావటం గర్వంగా ఉందని సంపత్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి సివిల్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 8:**

ప్రపంచ రెడ్ క్రాస్డినోత్సవం, తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి సివిల్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో 10 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని తమ మానవత్వాన్ని చాటుకున్నారు.రక్త ధానం చెయ్యడంవల్ల ఆరోగ్యం మంచిగా ఉండడమే కాదు ఇద్దరి ప్రాణాలు కాపాడినవారు అవుతారని రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు.రక్తదానం ఓ మహత్తరమైన సేవ అని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు ఈ సేవ కార్యక్రమాల్లో భాగస్వాములవుతుండాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పెద్దపల్లి చైర్మన్ కావేటి రాజగోపాల్, పాంపాటి శ్రీకాంత్ , సతీష్రెడ్డి, రాజేందర్, అనిల్కుమార్ డి వి ఎస్ మూర్తి , డాక్టర్ సిబ్బండి సురేష్, రాము పాల్గొన్నారు.

# పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు

**పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన..**

**ప్రైవేటు హాస్పిటల్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి...**

**ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 8:**

:పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం రోజున ఆరోగ్య శాఖ అధికారులతో స్థానిక నాయకులతో కలిసిపెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు భూమి పూజ, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అడగగానే 51 కోట్లు మంజూరు చేశారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ 15 నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది అన్నారు దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారన్నారు. ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ 15 నెలల కాలంలో అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేసుకునేదని ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగింది అన్నారు. సుమారు 40 మందికి జనరల్ సర్జరీలు కూడా జరిగాయన్నారు. గతంలో డెంటల్ కు సంబంధించిన పరికరాలు డాక్టర్లు లేక ప్రైవేటు ఆస్పత్రి వైపు మొగ్గు చూపేవారని ప్రస్తుతం డెంటల్ కు సంబంధించిన పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండి ఒక్క నెలలోనే సుమారు 300 మందికి డెంటల్ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో గుండె పరీక్షలు చేయించుకుంటే సుమారు 4,500 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా ఉన్నాయన్నారు.టు డి కో, ఈసీజీ తోపాటు ఎంజీయోగ్రామ్ పరీక్షలు కూడా డాక్టర్లు చేస్తున్నారన్నారు. నెలకు సుమారు 200 మంది గుండె సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవడం జరుగుతుందన్నారు .ఈ 15 నెలల కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉన్నారన్నారు . ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని యు రకాల శస్త్ర చికిత్సలు , డెలివరీలు, తదితర వైద్యం అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు ఆరోగ్య శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 08 :-** మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 200500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## తల్లీ ,తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది

**-.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పిల్లలు ఏదైనా సమస్య ఉంటే 1098 కు ఫోన్ చేయాలి**

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి, తండ్రి లేని పిల్లలు వారి సంరక్షకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -08:**

జిల్లాలో తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు వారి సం రక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం

**అన్ని శాఖల సమన్వయంతో... యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.**

**: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) మే 8:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు మరియు రామగుండం కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు పోలీస్ కమీషనర్ ఆదేశించారు.రామగుండం కమీషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. అని ఇండస్ట్రీయల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలి. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమీషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ /%ఖుఎ%, సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్, ఎస్ ఏ రాజు, డిప్యూటీ. కమాండెంట్,చందన్ కుమార్ సమత ఎన్టీపీసీ ఈడి లలిత్ కుమార్ ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి -2, ఎం సుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం., సోమనాథ్ సంక డిజిఎం హెచ్ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, హెచ్పీసీఎల్, రామగుండం, రవి రాజ్ ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపిఎం రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి జైపూర్ ఏసిపి ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, సిఐఎస్ఎఫ్ సిఆర్పీఫ్, అధికారులు, సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, తదితర సంస్థల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సమతా సైనికులు

**ఎన్టిపిసి,(ప్రజా జ్యోతి), మే 8:** స్థానిక ఎన్టిపిసి దేవీ గార్డెన్లో గోదావరిఖని జనగామ కు చెందిన సీఐ మేకల రవీందర్ సోదరుడు రాజశేఖర్ కు మేడిపల్లికి చెందిన చింతల సత్యం కుమార్తె ప్రణీతలకు జరిగిన వివాహ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర కమిటీ నాయకులు హాజరై నూతన దంపతులకు ఆశీర్వదించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భగవాన్ బుద్ధుని చిత్రపటాన్ని బహుకరించి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు మార్షల్ ముద్దమల్ల భార్గవ్, మార్షల్ కోలా శ్యామ్, మార్షల్ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు కమాన్పూర్ శ్రీనివాస్ మండల రాహుల్, గూడూరి లవన్ కుమార్, గోల్లే రాజ్ కుమార్, సంతపురి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టండి

**-మదర్సాలల్లో నివసించేవారిపై వివరాలు సేకరించాలి-**

**కరీంనగర్ బ్యూరో, మే 08, (ప్రజాజ్యోతి):**
పహల్గం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించడానికి తక్షణం చేపట్టాలని , ఆ దిశగా జాబితా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని , అలాగే తిమ్మాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి మదర్సాలాల్లో నివసించే ఇతర రాష్టాలకు చెందిన వారి యొక్క పూర్తి వివరాల ను సేకరించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ మండ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి గురువారం వినతపత్రం సమర్పించారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ ను కలిసారు. ఇటీవల కాశ్మీర్ లోని పహాల్గం జరిగిన ఉగ్రవాదుల దాడుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ఉగ్ర మూకలను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై అనేక చర్యలు చేపట్టిందన్నారు. అలాగే దేశంలో ఉన్న పాకిస్తానీలను గడువులోగా వెళ్ళిపోవాలని తెలియజేసిన కొంతమంది ఇక్కడే నివసిస్తున్నారని తెలిపారు. అలాంటి వారందరినీ గుర్తించి , జాబితా చేసి తక్షణం దేశం నుండి పంపించడానికి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి పంపించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు . అలాగే మదర్సాలలో వందల మంది నివాసం ఉంటున్నట్లు ఇంటలిజెన్స్ నివేదిక ఉన్న నేపథ్యం లో కరీంనగర్ కు దగ్గరగా హైవే కు ఆనుకొని ఉన్నటువంటి మండలం అయినందున అనుమానితుల కదలికలపై నిఘా ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో కోరారు. వివిధ గ్రామాల్లో గత



ఇరవై ఏళ్ల క్రితం నుండి ఏర్పాటు చేసిన మదరసాల లో నివసించే తెలంగాణే తరుల వివరాలను సేకరించాలని కోరారు.భారత ప్రభుత్వం తో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తింపు లేకుండా నివసించే తెలంగాణేతరులను వెంటనే వారి ప్రాంతాలకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన క్రమంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. అనంతరం నూతనంగా తిమ్మాపూర్ భాద్యతలు తీసుకున్న తహసీల్దార్ ను శాలువాతో సన్మానం చేసారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మల్లారెడ్డి,వేల్పుల ఓదయ్య,దుర్గుంటి శేఖర్ రెడ్డి, శాబోలు గణేష్,వేల్పుల అరవింద్ తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా "ఆపరేషన్ చబుత్రా"

**గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 8:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు.??రాత్రి 10గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.??తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగా బయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది.??యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు.?? చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పూట బయట తిరుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది.??ఆపరేషన్ చభుత్ర లో పట్టుబడిన వారి యొక్క వెహికల్స్ ను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి గారు తెలిపినారు. ఈ యొక్క ఆపరేషన్ చభుత్ర లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు..



# నవభారత్ సాక్షరతా కార్యక్రమం పై అవగాహన సమావేశం

**జగిత్యాల,మే 8, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల జిల్లా,తేదీ 8 -5- 2025 గురువారం రోజున అందరికీ విద్యలో భాగంగా (ఎన్.ఐ. ఎల్ పి.) నవభారత సాక్షాత్ కార్యక్రమం పై జిల్లాలోని సంబంధిత అధికారులకు , శిక్షణ సిబ్బందికి వర్చువల్ విధానం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 20 మండలాల విద్యాధికారులు ,20 మండలాల ఏపీయం లు ,20 మండలాల స్వయం సహాయక సంఘాల లీడర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి వారి జీవితాల్లో వెలుగులు నింపే ఒక మంచి కార్యక్రమం ఇది అని తెలుపుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులను, అదేవిధంగా మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించి వారికి సంబంధిత శిక్షకుల ద్వారా ఆయా కేంద్రాలలో బోధన చేస్తూ కనీసం రాయటం,చదవడం అంకెలు గుర్తించేలా తర్ఫీదునివ్వాలని అదేవిధంగా మధ్యలో చదువు మానేసిన వారందరినీ కూడా గుర్తించి ఓపెన్ స్కూల్స్ విధానంలో నమోదు చేయించాలని తెలిపారు . జిల్లా పరిషత్ సీఈవో గౌతంరెడ్డి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్య అనేది జీవితంలో అత్యంత విలువైనదని, విద్యతోనే ఏదైనా సాధించగలమని, నిరక్షరాస్యుల జీవితాలను మెరుగుపరిచే ఒక మంచి కార్యక్రమం అని శిక్షకులంతా ఇచ్చిన లక్ష్యానికి అనుగుణంగా అంకితభావంతో ఇది మనందరి కార్యక్రమం అని భావిస్తూ, సరైన కార్యచరణ ప్రణాళికతో ముందుకెళ్ళినప్పుడు గ్రామ గ్రామాన ఉన్న మహిళా సంఘ సభ్యులు నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య బోధిస్తే అక్షరాస్యత శాతం పెంపు సులభతరం అవుతుందని వారికి సరైన బోధన అందించి అక్షరాస్యులుగా చేస్తే వారు కూడా విలువైన జీవితాన్ని గడుపుతారని అందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారం తీసుకోవాలని జిల్లా అక్షరాస్యత శాతాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా డి ఆర్ డి ఓ అధికారి రఘువరన్ మాట్లాడుతూ జిల్లాలోని ఏపీయంలు, సిసిఓలు వారి ఆధ్వర్యంలో ఉన్నటువంటి సభ్యులతో నిరక్షరాస్యులను, మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించి సంబంధిత ప్రొఫార్మాలో రికార్డు చేయాలన్నారు.

ప్రతి ఒక నెలకు జిల్లా స్థాయిలో మానిటరింగ్ ఉంటుందని, మండల స్థాయిలో గ్రామస్థాయిలో (15) రోజులు ఒకసారి సమన్వయ సమావేశాలు ఏర్పరచుకొని ఎంత ప్రగతి సాధించామని చర్చించాలని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం సర్వే నిర్వహించి నిరక్షరాస్యులను గుర్తించాలని ఉల్లాస్ అనే ఆప్ లో నమోదు చేయాలని తెలిపినారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ప్రతాపరావు, డిస్ట్రిక్ట్ టాస్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, డిఆర్డిఓ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ అధికారి జిల్లాలోని వివిధ మండలాల విద్యాధికారులు , ఏపిఎంలు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల మే 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను కలిసి పలు అంశాలపై చర్చించారు. కోరుట్ల పట్టణంలోని సహాయ రవాణా అధికారి (ఆర్టీఏ) కార్యాలయానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాల్సిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షం, ఈదురు గాలుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, ఉమ్మడి



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి ఉన్నారు.

# ఆపరేషన్ 'సిందూర్' సక్సెస్ సందర్భంగా న్యాయవాదుల ర్యాలీ




**కోరుట్ల మే 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని, ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్ - పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ..పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్, జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్, ఫసియొద్దీన్, లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు గంగ్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్, ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివాస్, జూనియర్ నాయవాదులు అల్లె రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేష్, గణేష్, వివేక్, శ్రీనివాస్, అనిల్, రాజు, రాజేందర్, రమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు

**జగిత్యాల టౌన్ మే 8( ప్రజా జ్యోతి)**
మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పునస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రములో జగిత్యాల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల



లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ హయాం లొ లకు చట్టసభల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ శాశనసభలో తీర్మానం చేసి ఏకగ్రీ వంగా ఆమోదించి కేంద్రానికి పంపిన %దీఙ% బిడ్డ అన్న ప్రభాకరన్నా ను ఎన్నడికి మర్చిపోరు అన్నారు. 76 సంవత్సరాలుగా లకు జరగని న్యాయం పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రము లోని 58% లు ముక్తకంట ము తో జన్మదినన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా 33 జిల్లాల్లో నిర్వహిచడం జరిగినది. ఇట్టి కార్యక్రమంసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మూనిపట్ల లక్ష్మీనా రాయణ,బండపెల్లి మల్లేశ్వరి, రాపర్తి రవి, గుండేటి రాజు, గాజుల నగేష్, బండి సత్యం, జనార్ధన్ రెడ్డి, వంశీ, అడ్వకేట్ అశోక్, సలీం,రాపర్తి వినోద్, సత్యం, శంకర్, దేవంధర్, బిసి కుల సంఘ నాయకులు, వివిధ పార్టీల బిసి నాయకులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్లకు అభినందనలు

**జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్**

**జగిత్యాల టౌన్ మే 08 ప్రజాజ్యోతి:**



పహేల్గాం హత్యాకాండ కు ప్రత్యేకంగా పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలపై దాడులను విజయవంతంగా నిర్వహించిన భారత ఆర్మీ జవాన్లకు అభినందనలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారత జవాన్లకు సంఘీభావంగా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ కు మన భారతదేశం గట్టి బుద్ధి చెప్పడం భారతీయులందరికీ గర్వకారణం అన్నారు. సామాన్య ప్రజలకు ఆస్తులకు నష్టం వాటిల్లకుండా కేవలం తీవ్రవాద శిక్షణ శిబిరాలనే లక్ష్యంగా చేసుకొని వాటిని సమర్థవంతంగా ధ్వంసం చేసిన భారత ఆర్మీ జవాన్ల సామర్థ్యాన్ని కొనియాడారు. తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారతదేశానికి, భారత సైన్యానికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్, టీజీఈ జేఏసీ చైర్మన్ నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు,గంగరాజం, హరికిరన్,అరుణ,ఆనందరావు,అమరేందర్ రెడ్డి,రాజేశం,శ్రీనివాస్ గౌడ్, వకీల్,హకీమ్,అశోక్ రాజు పలువురు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్‌లో లక్కీ డిప్ ద్వారా అడ్మిషన్లు

**కోరుట్ల మే 08 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో 05,వ తరగతి నాన్ మైనారిటి సీట్ల కొరకై దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు జగిత్యాల డిఎండబ్ల్యూఓ చిత్రూ, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ఆర్ఎల్సీ రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం లక్కి డిప్ నిర్వహించి, పిల్లలకు 05,వ తరగతిలో అడ్మిషన్లు కేటాయించారు. అనంతరం 10,వ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, కోరుట్ల పట్టణంలోనే అత్యధిక మార్కులు పొందిన మైనారిటీ పాఠశాల విద్యార్థులను డిఎండబ్ల్యూఓ, ఆర్ఎల్సీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ నయీం, మైనారిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అన్వర్ సిద్దిఖీ, మైనారిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ వసివుర్ రహమాన్, పాత్రికేయులు అబ్దుల్ మునవీర్, ముక్రం బేగ్, అబ్దుల్ రహీం, మహమ్మద్ యూనుస్ మహమ్మద్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.